కాంగ్రెస్, బీజేపీ వల్లే వర్గీకరణలో జాప్యం

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, ఆగస్టు 1: జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ వల్లే ఎస్సీ వర్గీకరణలో జాప్యం జరిగిందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి నుంచి ఈ అంశంపై బీఆర్ఎస్ చిత్తశుద్ధితో కృషి చేసిందని, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేశామని ఈ సందర్భంగా గుర్తుచేశారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సీఎం హోదాలో వర్గీకరణకు మద్దతుగా ప్రధానికి స్వయంగా లేఖను ఇచ్చారన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే వర్గీకరణ ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

సుప్రీం కోర్టు తీర్పుపై హర్షం

నర్సంపేట/వర్ధన్నపేట/వరంగల్‌చౌరస్తా, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకుడు ప్రణయదీప్ మాదిగ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో సంబురాలు నిర్వహించారు. వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఉద్యమిస్తున్నామని, ఈ తీర్పు భావితరాల్లో ఆత్మవిశ్వాసం కలుగజేసిందన్నారు. సుప్రీంకోర్టు తీర్పు అగ్రవర్ణాల పాలకులకు చెంపపెట్టు అని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని బీజేపీ నాయకుడు రాణాప్రతాపరెడ్డి అన్నారు. వర్గీకరణకు ప్రధానమంత్రి మోదీ పూర్తి మద్దతు ప్రకటించారన్నారు. వర్ధన్నపేటలో ఎమ్మార్పీఎస్ నాయకులు సంబురాలు జరుపుకున్నారు. కంజర్ల మహేశ్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. ఎంఈఎఫ్ జిల్లా ఇన్‌చార్జి ఉదయ్ ఆధ్వర్యంలో ఎంజీఎం హాస్పిటల్ ఆవరణలో ఎంజీఎం విభాగం ప్రతినిధులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు.

చేతిపంపును ప్రారంభించిన ఇటలీ దేశస్తులు

కాట్రపల్లిలో బోరింగ్‌ను ప్రారంభిస్తున్న ఇటలీ దేశస్తులు

సంగెం, ఆగస్టు 1: కాట్రపల్లిలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతిపంపును గురువారం ఇటలీ దేశస్తులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇటలీలోని క్యాథలిక్ మిలాన్ యూనివర్సిటీ నుంచి హాజరైన లెటిజియా ప్యాంటనీ, సెసీలియ ఫటోర్, ఇమాన్యుయల్ హబిటేమారియం టెసతపాయ్‌ని గ్రామస్తులు పూలమాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ బాలవికాస సంస్థ ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం మేనేజర్ మధుసూదన్‌రెడ్డి, ప్రశాంత్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మార్కెటింగ్ ఆర్‌డీగా శ్రీనివాస్, డీడీగా పద్మావతి

కాశీబుగ్గ, ఆగస్టు 1: మార్కెటింగ్ శాఖ వరంగల్ రీజనల్ డైరెక్టర్ (ఆర్‌డీ)గా ఉప్పుల శ్రీనివాస్ హైదరాబాద్ నుంచి బదిలీపై వచ్చారు. అలాగే, డిప్యూటీ డైరెక్టర్ (డీడీ)గా సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ స్పెషల్‌గ్రేడ్ సెక్రటరీగా విధులు నిర్వర్తిస్తున్న వి.పద్మవతి బదిలీపై వచ్చారు. వరంగల్‌లో విధులు నిర్వర్తిస్తున్న జేడీఎం ఎన్నారపు మల్లేశం, డీడీఎం అజ్మీరా రాజునాయక్, వరంగల్ డీఎంవో, నర్సంపేట మార్కెట్ కార్యదర్శి పాలకుర్తి ప్రసాద్‌రావు హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. వరంగల్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఆర్.లక్ష్మణ్‌గౌడ్ హైదరాబాద్‌కు బదిలీ అయ్యారు. వరంగల్‌లో డీఈగా పని చేస్తున్న ఎం.ఎల్లేశ్ ఖమ్మం జిల్లాకు, హైదరాబాద్‌లో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎం. సుజాత వరంగల్ జిల్లాకు బదిలీ అయ్యారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి : సీఐ

ఖానాపురం, ఆగస్టు 1: సైబర్ నేరాలపై అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని దుగ్గొండి సీఐ రాజగోపాల్ అన్నారు. అశోక్‌నగర్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలు, డయల్ 100, 1930 పోక్సో చట్టాలపై విద్యార్థినులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై రఘుపతి, కేజీబీవీ ఎస్‌వో మేనక, పీజీసీఆర్‌టీ మంజుల, సీఆర్పీలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాతియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc.
మునిసిల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును.
డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

నేత్రాల సేకరణ

వరంగల్‌చౌరస్తా, ఆగస్టు 1: మరణానంతరం చేసే నేత్రదానం ద్వారా ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగులు నింపొచ్చని నేత్ర, అవయవ, శరీరదాతల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండ్రెడ్డి మల్లారెడ్డి అన్నారు. కాశీబుగ్గకు చెందిన భవిరిశెట్టి విజయ్‌కుమార్(64) మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యుల అంగీకారంతో అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రాంతీయ నేత్ర వైద్యశాల, ఎల్‌వీ ప్రసాద్ హాస్పిటల్ నేత్ర సేకరణ నిపుణుల పర్యవేక్షణలో నేత్రాలు సేకరించారు. నేత్రాలు, అవయవ దానం చేసేవారు 8790548706 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

రమణయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వినోద్‌కుమార్

పరామర్శ

గీసుగొండ, ఆగస్టు 1: వరంగల్ 15వ డివిజన్ మొగిలిచెర్లకు చెందిన బెజ్జల రమణయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని గురువారం కరీంగనర్ మాజీ ఎంపీ బోయిన పల్లి వినోద్‌కుమార్ పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం, డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, కార్పొరేటర్ మనోహర్, నాయకులు గజ్జి రాజు, ఉజ్వల్, సూరి, అశోక్ పాల్గొన్నారు.

VAAGDEVI ENGINEERING COLLEGE
AUTONOMOUS AND ACCREDITED BY NAAC WITH 'A+' GRADE
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH
TGEAPCET CODE : VGWL
Khammam Road, Bollikunta, Warangal-506005, Telangana State
ADMISSION NOTIFICATION FOR B-CATEGORY SEATS IN B.TECH
Applications are called from eligible candidates for "B" Category seats for the Academic Year 2024-25 for Admission into the following B.Tech. courses.
Course: ECE | CSE | CSE(AI&ML) | CSE(DS)
The candidates may obtain application forms from the college office on all working days from 9:30a.m to 04:30p.m or download from the college website. Last date for submission of filled-in application along with necessary documents is by 05:00p.m on 09.08.2024.
Note: Admissions will be made as per guidelines issued by the Govt. of Telangana from time to time.
Date: 01.08.2024 Sd/- Principal
Contact: 8886536969, www.vecw.edu.in

వర్ధన్నపేటలో నిరసన ర్యాలీ తీస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రాయపర్తిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పాలి

- మహిళా ఎమ్మెల్యేలను అవమానించిన సీఎం
- మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై మండిపాటు
- జిల్లావ్యాప్తంగా దిష్టిబొమ్మల దహనం

పోచమ్మమైదాన్, ఆగస్టు 1: అసెంబ్లీ సమావేశాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసి మహిళలను అవమానించారని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు గురువారం నన్నపునేని ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం డౌన్‌డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డికి మహిళా ఎమ్మెల్యేలపై గౌరవం లేదని, వారిని ఇష్టమొచ్చట్లు మాట్లాడితే మహిళా లోకం తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. మహిళా ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను తీవ్రతరం చేస్తామని నన్నపునేని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మరుపల్లి రవి, మణెక్క, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆడబిడ్డలను అగౌరవపరిచిన సీఎం

నర్సంపేట : తెలంగాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి కూడా సీఎం రేవంత్‌రెడ్డికి లేదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాయిడి రవీందర్‌రెడ్డి అన్నారు. మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీత లక్ష్మారెడ్డిపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేటలోని అంబేద్కర్ సెంటర్‌లో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడబిడ్డలను నమ్ముకుంటే జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ అసెంబ్లీ సాక్షిగా సీఎం తన స్థాయిని మరిచి చేసిన నీచమైన వ్యాఖ్యలను ప్రతి ఒక్కరూ ఖండించాలని కోరారు. ఆడబిడ్డలకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, కౌన్సిలర్లు దేవోజు తిరుమల, బానాల ఇందిర, కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్‌రెడ్డి, నాయకులు గోనె యువరాజు, కొల్లూరి లక్ష్మీనారాయణ, మండల శ్రీనివాస్, పీ యాదగిరి, పైసా ప్రవీణ్, నాయిని వేణు, చుక్క అనిల్, గద్దె చంద్రమౌళి, పెండెం వెంకటేశ్వర్లు, తోట సుదర్శన్, ఆంబోత్ రాజు, కొమ్ముల కరుణాకర్, పెరుమాండ్ల రవి, మేడిద శ్రీనివాస్, మడికొండ నరేందర్ పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో బీఆర్ఎస్ నిరసన

వర్ధన్నపేట/రాయపర్తి: శాసనసభలో మహిళా ఎమ్మెల్యేలను అవమానపరిచేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు ర్యాలీ, జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జడ్పీటీసీ మార్గం భిక్షపతి, మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హోంశాఖ మంత్రిగా, తెలంగాణ వచ్చిన తర్వాత విద్యా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి, ప్రస్తుత శాసనసభలో ఎమ్మెల్యేగా ఉన్న సబితా ఇంద్రారెడ్డిని అవమానపరిచేలా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మాట్లాడడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ వైస్ చైర్మన్ కోమాండ్ల ఎలేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు గుజ్జ సంపత్‌రెడ్డి, గోపాల్‌రావు, తోటకూరి రామణి, వెంకట్‌రెడ్డి, కుమారస్వామి, శ్రీనివాస్, శ్రీధర్, ఎల్లయ్య పాల్గొన్నారు. రాయపర్తిలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో నయీం, సురేందర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, భూక్యా భద్రూనాయక్, రంగయ్య, వెంకన్న, ఆశ్రఫ్ పాషా, చందురామ్, సింహాద్రి, శ్రీనివాస్‌నాయక్, రాజు, యాదగిరి, మల్లేశ్, అఖిల్, మధు, మన్నా, నరేశ్ పాల్గొన్నారు.

కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇస్తున్న ప్రజా ప్రతినిధులు

రైల్వే మంత్రిని కలిసిన ప్రజాప్రతినిధులు

నెక్కొండ, ఆగస్టు 1: నెక్కొండలో ఇంటర్‌సిటీ రైలు హాల్టింగ్‌ను పునరుద్ధరించి శాశ్వత హాల్టింగ్ కల్పించాలని కోరుతూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను గురువారం మానుకోట ఎంపీ బలరాంనాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఢిల్లీలో కలిశారు. ఇంటర్‌సిటీతోపాటు శాతవాహన, చార్మినార్, నవజీవన్, షిరిడీ, కరీంనగర్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు హాల్టింగ్ ఇవ్వాలని మంత్రికి విన్నవించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి పొడిగింపుతోపాటు రైల్వేస్టేషన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని వారు తెలిపారు. వారి వెంట టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కిసాన్‌సెల్ అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌రావు, పర్వతగిరి మాజీ జడ్పీటీసీ సింగులాల్ ఉన్నారు.

'అక్రమ అరెస్టులు తగవు'

నర్సంపేట, ఆగస్టు 1: హమాలీలను అక్రమంగా అరెస్టు చేయడం తగదని సివిల్ సప్లయ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. నర్సంపేటలో గురువారం ఆయన మాట్లాడుతూ హైదరాబాద్‌లో నిర్వహించనున్న ధర్నాకు వెళ్తున్న కార్మికులను అరెస్టు చేసి స్టేషన్లకు తరలించారన్నారు.

పరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకోవాలి

కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి

ఖిలా వరంగల్, ఆగస్టు 1: ఇన్నర్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సత్య శారద ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం ఆమె అధికారులతో సమీక్షించారు. ఖిలావరంగల్, గొర్రెకుంట, ఎనుమాముల రైతులకు త్వరితగతిన పరిహారం చెల్లించాలని అధికారులకు సూచించారు. వరంగల్‌లో స్పోర్ట్స్ స్టేడియం, క్రీడానగరం ఏర్పాటుకు నగర పరిసర ప్రాంతాల్లో 50 నుంచి 100 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించాలన్నారు. కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ నగరంలో స్పోర్ట్స్ స్టేడియం ఆవశ్యకత ఉందన్నారు. సమావేశంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకాడే, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, వరంగల్, ఖిలావరంగల్ తహసీల్దార్లు ఎండీ ఇక్బాల్, బండి నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

అట్రాసిటీ కేసులను పరిష్కరించాలి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని కలెక్టర్ సత్య శారద అన్నారు. పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ హాస్టళ్లల్లో అందిస్తున్న మెనూ కనిపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెన్నారావుపేట, నర్సంపేట, దుగ్గొండి మండలాల్లో గుడుంబాను అరికట్టాలని ఎక్సైజ్ అధికారులకు సూచించారు. హాస్టళ్లల్లో నిబంధనలు ఉల్లంఘించే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. డీసీపీ రవీందర్ మాట్లాడుతూ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం చేస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి భాగ్యలక్ష్మి, జడ్పీ సీసీవో రాం రెడ్డి, డీఏవో ఉషాదయాళ్, గిరిజన సంక్షేమ అధికారి సౌజన్య, డీడబ్ల్యూవో హైమావతి పాల్గొన్నారు. అలాగే, తల్లిపాల వారోత్సవాలపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.

నష్టపోయిన ఆటో కార్మికులను ఆదుకోవాలి

- బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు యువరాజు
- ఘనంగా ఆటో కార్మికుల దినోత్సవం

నర్సంపేట, ఆగస్టు 1: రాష్ట్రంలో మహాలక్ష్మి పథకంతో నష్టపోయిన ఆటో కార్మికులను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని నవ తెలంగాణ యూనియన్, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు డిమాండ్ చేశారు. ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నర్సంపేట పట్టణంలో ఆటో కార్మికులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతి చెందిన ఆటో కార్మికుల కుటుంబాలకు రూ. 50 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, నెలనెలా రూ.12 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రూ. వెయ్యి కోట్లతో ఆటో డ్రైవర్ల రక్షణ కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. ఆటో డ్రైవర్లకు రుణమాఫీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిల్లా అధ్యక్షుడు కందికొండ శ్రీనివాస్, కొల్లూరి లక్ష్మీనారాయణ, దేవుళ్లపల్లి గణేశ్, పెండెం వెంకటేశ్వర్లు, పెండ్యాల నర్సయ్య, అంజపెల్లి రాజయ్య, తేజావత్ సాయి, గోనెల ప్రేమ్, కాట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆటో కార్మికులు

ఆటో డ్రైవర్ల వేడుకలు

ఖానాపురం/చెన్నారావుపేట/నెక్కొండ: ప్రపంచ ఆటో డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా ఖానాపురంలో ఆటో డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు హరిబాబు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు యాకాంబ్రం, భిక్షపతి, రంగు కుమార్, నర్సింహారావు, గాలిద్ పాషా, హైమద్ పాషా, చోటెమియా పాల్గొన్నారు. చెన్నారావుపేటలో ఆటో డ్రైవర్ల యూనియన్ గౌరవ అధ్యక్షుడు కంది కృష్ణారెడ్డి, అధ్యక్షుడు బండారి సత్యం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. అనంతరం మండలకేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. నెక్కొండలో నవత ఆటో యూనియన్ అధ్యక్షుడు మోడెం సురేశ్ ఆధ్వర్యంలో మండలంలోని ఆటో డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు. తహసీల్దార్ రాజ్‌కుమార్, సీఐ చంద్రమోహన్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలని కోరారు.

అప్రమత్తంగా ఉండాలి

వర్ధన్నపేట, ఆగస్టు 1: వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని డీఆర్‌డీఏ సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ భవాని సూచించారు. ఇల్లందలో గ్రామైక్య సంఘాల సభ్యులకు గురువారం మహిళలకు ఆరోగ్యాల పరిరక్షణపై అవగాహన కల్పించారు. మహిళలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎంలు వేణు, సుధాకర్, సీసీ గోలి కొమురయ్య, వీవో ప్రతినిధులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన సిటీ ప్లానర్, డిప్యూటీ కమిషనర్

వరంగల్, ఆగస్టు 1 : బల్దియా సిటీ ప్లానర్ శైలజ, డిప్యూటీ కమిషనర్ ప్రసన్నరాణి, ట్యాక్సేషన్ అధికారి బిర్రు శ్రీనివాస్ గురువారం బాధ్యతలు చేపట్టారు. సిటీ ప్లానర్ శైలజ క్యాంపు కార్యాలయంలో కమిషనర్ అశ్విని తానాజీ వాకడేను, డిప్యూటీ కమిషనర్, ట్యాక్సేషన్ అధికారి మేయర్ గుండు సుధారాణిని మర్యాదపూర్వకంగా కలిశారు. డీఈ రాజ్‌కుమార్, టెక్నికల్ అధికారి గౌతమి బాధ్యతలు చేపట్టారు.

'సమస్యలు పరిష్కరించాలి'

చెన్నారావుపేట, ఆగస్టు 1: మాడల్ స్కూల్‌లో 11 ఏళ్లుగా పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అమీనాబాద్ మోడల్ స్కూల్ టీచర్లు కోరారు. గురువారం వారు మాట్లాడుతూ ఉద్యోగ నియామకాలు చేపట్టిన నాటి నుంచి ఇంత వరకు ఉద్యోగోన్నతులు, బదిలీలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సకాలంలో జీతాలు ఇవ్వాలని, సర్వీస్ రూల్స్ తక్షణమే అమలు చేయాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరారు.

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

- పిల్లల్లో రోగనిరోధక శక్తి పెంపు
- కలెక్టర్ సత్య శారదాదేవి
- తల్లిపాల వారోత్సవాలు షురూ

కరీమాబాద్, ఆగస్టు 1: బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష అని కలెక్టర్ డాక్టర్ సత్య శారదాదేవి అన్నారు. జిల్లావ్యాప్తంగా గురువారం తల్లిపాల వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఖిలావరంగల్ మండలం జక్కలొద్దిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు పట్టడం వల్ల వారిలో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలల్లో బిడ్డకు కావాల్సిన పోషకమెండుగా ఉంటాయన్నారు. తల్లి పాలు పట్టడం వల్ల ఇటు బిడ్డకు, అటు తల్లికి ఆరోగ్యకరమన్నారు. ఐసీడీఎస్ సిబ్బంది తల్లులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నేలపై కూర్చొని తల్లులు, చిన్నారులతో ముచ్చటించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ అరుణ, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిడ్డకు ముర్రు పాలు తాగించాలి

నర్సంపేట/ఖానాపురం/వర్ధన్నపేట: అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి ముర్రుపాలు తాగించాలని సీడీపీవో విద్య అన్నారు. నర్సంపేట పట్టణంలో అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సులు నిర్వహించారు. బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం కోసం తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రాలకు రావాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ నాగరాణి, సూపర్‌వైజర్ ఝాన్సీ, కౌన్సిలర్ దార్ల రమాదేవి, టీచర్లు గోర్రె రాధ, శిరీష పాల్గొన్నారు. ఖానాపురంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు తాగిస్తే వ్యాధినిరోధకత పెరుగుతుందని డాక్టర్ జ్యోతి అన్నారు. కనీసం ఆరు నెలల వరకు ప్రతి తల్లి తన బిడ్డకు పాలు పట్టాలన్నారు. రెండేళ్ల వరకు తల్లిపాలను కొనసాగించవచ్చని సూచించారు. 7వ నెల నుంచి తల్లిపాలతోపాటు అనుబంధ ఆహారాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రమ, మాధవి, కార్యదర్శి సుప్రజ, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలం ఇల్లందలో అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో వర్ధన్నపేట సీడీపీవో డొబేరా పాల్గొన్నారు. మహిళలకు అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు విధిగా అవగాహన కల్పించాలని సూచించారు. సూపర్‌వైజర్ చంద్రకళ, లలిత, అరుణ, నీరజ, సువర్ణ, మాధవి, మధవీలత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

కరీమాబాద్ : చిన్నారులతో కలెక్టర్ సత్య శారదాదేవి

ఖానాపురం: ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

ఐసీడీఎస్‌లో బదిలీలు

హనుమకొండ, ఆగస్టు 1 : సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలోని స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో ఉద్యోగులను బదిలీ చేస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హనుమకొండ అర్బన్ ప్రాజెక్టు సీడీపీవో, జిల్లా ఇన్‌చార్జి సంక్షేమాధికారి మధురిమ నర్సంపేటకు బదిలీ అ